సాక్షి

అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం । 8 । సెప్టెంబర్ । 2023



రోగికి అంబులెన్సు ఏర్పాటు

ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న రోగిని కేజీహెచ్‌కు తరలించేందుకు శెట్టి వినయ్ అంబులెన్సు సమకూర్చారు. IIలో



పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోం దని ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి తెలిపారు. IIలో



మెరుగైన వైద్య సేవలు అందించాలి

చింతపల్లి ఏరియా ఆస్పత్రిని గురువారం వైద్య విధాన పరిషత్ జిల్లా సమన్వయకర్త కిల్లు కృష్ణారావు సందర్శించారు. IIలో

న్యూస్‌రీల్

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేడు పాడేరు రాక

సాక్షి,పాడేరు: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి ఈనెల 8.9తేదీల్లో పాడేరులో పర్యటిస్తారని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం విజయవాడ నుంచి విమానంలో బయలుదేరి సాయంత్రం 4.10కు విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో రాత్రి 7.10గంటలకు పాడేరు చేరుకుని పీఎంఆర్‌సీ భవనంలోని అతిథి గృహంలో బస చేస్తారు. శనివారం ఉదయం 9గంటలకు కలెక్టరే ట్‌కు ఆయన చేరుకుంటారు. అల్లూరిసీతారామ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన సమీక్షిస్తారని పీవో వెల్లడించారు. ఆయా జిల్లాల అధికారులంతా ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి జవహర్‌రెడ్డి నిర్వహించే సమీక్షలో పాల్గొం టారని ఆయన తెలిపారు. ఈ సమావేశం అనం తరం మధ్యాహ్నం 3గంటలకు పాడేరు నుంచి విశాఖ ఎయిర్‌పోర్టుకు వెళ్తారని ఆయన పేర్కొన్నారు.

గవర్నర్ పర్యటన రద్దు

సాక్షి,పాడేరు: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అరకు పర్యటన రద్దు అయ్యిందని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వతేదీ ఆదివారం గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు చేసినప్పటికి, కొన్ని అని వార్య కారణాలతో ఆయన పర్యటన రద్దయిం దని పీవో పేర్కొన్నారు.

గంజాయి మొక్కలు ధ్వంసం



గంజాయి మొక్కలకు నిప్పు పెడుతున్న ఎస్ఐ రంజిత్‌కుమార్, ఇతర సిబ్బంది

సాక్షి,పాడేరు: మండలంలోని మారుమూల కిం చూరు సమీపంలోని కొండపై సుమారు 10సెం ట్ల భూమిలో వేసిన గంజాయి మొక్కలను గురువారం ధ్వంసం చేశామని ఎస్ఐ రంజిత్‌కు మార్ తెలిపారు. వీఆర్వో సమక్షంలో గంజాయి మొక్కలను పెకిలించి, వాటికి నిప్పు పెట్టామ న్నారు. గంజాయి సాగు చేపట్టిన బొంజంగి గ్రామానికి చెందిన పూజారి బాలరాజును అరెస్ట్ చేశామని ఆయన పేర్కొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న దేవీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు సబ్జెక్టు బోధనకు అతిథి అధ్యాపకుని నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి. కరుణకుమార్ తెలి పారు. అభ్యర్థులు ఎంఏ తెలుగు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైనవారు, విశ్రాంత అధ్యా పకులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

జీసీసీ చౌక డిపోల తనిఖీ



నిల్వలను తనిఖీ చేస్తున్న ఆడిటర్లు

రాజవొమ్మంగి: విశాఖకు చెందిన ఆడిటర్ల బృందం గురువారం మం డలంలోని పలు జీసీసీ చౌక దుకా ణాల్లో నిల్వలను పరిశీలించాయి. ప్రజలకు అందు తున్న సేవలపై ఆరా తీశాయి. జడ్డంగిలోని గోదాములో స్టాక్ వివరాలు సేకరించారు. స్థానిక జీసీసీ కార్యాలయంలో రికార్డులను పరి శీలించారు. రంపచోడవరం డివిజన్‌లో మూడు రోజులుగా ఈ తనిఖీలు జరుగుతున్నట్టు బృం దం సభ్యులు తెలిపారు. జీసీసీ మేనేజర్ విజ యలక్ష్మి పాల్గొన్నారు.

బాలింత ఆత్మహత్యాయత్నం



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్వాతి

చింతపల్లి రూరల్: భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా బాలింత ఆత్మహత్యకు యత్నించిం ది. సీలేరు పంచాయతీ బూసికొండ గ్రామానికి చెందిన గిరి మహిళ శంకం స్వాతితో భర్త రాం బాబు తరచూ గొడవ పడేవారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం మళ్లీ వారి మధ్య గొడవ తలెత్తింది. దీంతో స్వాతి ఇంట్లో ఉన్న పోలిక్ యాసిడ్ మాత్రలు అధిక మొత్తంలో మింగేసిం ది. భర్త గమనించి వెంటనే సీలేరు ఆస్పత్రికి తర లించాడు. అక్కడ నుంచి చింతపల్లి ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని వైద్యులు తెలిపారు.

ముంచెత్తిన వాన



చింతూరు మండలంలో రహదారి పైనుంచి ప్రవహిస్తున్న జల్లివారిగూడెం వాగు

- పొంగి ప్రవహిస్తున్న గెడ్డలు, వాగులు
- స్తంభించిన జనజీవనం
- కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తం

సాక్షి,పాడేరు : జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజుల నుంచి విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనం తగిరి, పాడేరు, లంబసింగి, దారకొండ, మారేడుమి ల్లి, మోతుగూడెం ఘాట్ ప్రాంతాల్లోను భారీ వర్షాలు కురుస్తుండడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. శబరి, గోదావరి నదుల్లో వరదనీరు చేరుతోం ది. గండిపోశమ్మ ఆలయంలోకి వరదనీరు చేరుతోంది. చింతూరు డివిజన్‌లోనూ భారీ వర్షాలు వర్షాలు కురుస్తుండటంతో వాగుల్లో వరద ఉధృతి నెలకొంది. వరద ఉధృతి నెలకొన్నందున ఐటీడీఏ పరిధిలోని అన్ని మండలాల అధికారులను కలెక్టర్ సుమిత్‌కు మార్ అప్రమత్తం చేశారు. వర్షాలకు జి.మాడుగుల మండలం మద్దిగరువు, పాడేరు మండలం గుత్తుల పుట్టు వారపుసంతలకు మధ్యాహ్నం వరకు ఆటంకం ఏర్పడింది. మత్స్యగెడ్డ బొక్కెళ్లు సమీపంలో కాజ్‌వే మీదుగా ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాయిగెడ్డ ప్రాంతానికి రాకపోకలు నిలిచిపోయాయి. జోలాపుట్టు జలాశయంలో నీటి మట్టం పెరుగుతోంది.

జిల్లావ్యాప్తంగా 875 ఎంఎం వర్షపాతం నమోదు

జిల్లా వ్యాప్తంగా గురువారం 875 ఎంఎం నమోదై నట్టు కలెక్టరేట్ అధికారవర్గాలు తెలిపాయి. జిల్లాలో అత్యధికంగా కూనవరంలో 97.4 మిల్లీమీటర్లు, అత్యల్పంగా దేవీపట్నంలో 16.2 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైంది. వీఆర్‌పురంలో 71.4, చిం తూరులో 64.6, కొయ్యూరులో 63.2, మారే డుమిల్లిలో 52.2, డుంబ్రిగుడలో 50.8, ఎటపాకలో 49.2, అడ్డతీగలలో 40.6 ఎంఎం నమోదైంది. రం పచోడవరంలో 36, జీకేవీధిలో 36.2, అనంతగిరిలో 35.2, ముంచంగిపుట్టులో 33,8, పెదబయలులో 30.6, జి.మాడుగులలో 32.6, హుకుంపేటలో 28.2, చింతపల్లిలో 26.6, రాజవొమ్మంగిలో 24.6, పాడేరులో 22.6, అరకులో 22.6, వై.రామవరంలో 20.8, గంగవరంలో 19.2 ఎంఎం నమోదైందని అధి కారవర్గాలు తెలిపాయి.

ముంచంగిపుట్టులో..

ముంచంగిపుట్టు: మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి.లక్ష్మీపురం, బుంగాపుట్టు ,బూసిపుట్టు,రంగబయలు పంచాయితీల్లో గెడ్డల్లో భారీగా వరద నీరు చేరింది. కించాయిపుట్టు పం చాయితీ వర్కుగుమ్మి వాగు ఉధృతంగా ప్రవహిస్తోం ది. నిత్యావసర సరుకులు, అత్యవసర పనుల నిమిత్తం గిరిజనులు ప్రాణాలకు తెగించి వాగులను దాటుకొని మండల కేంద్రానికి వచ్చారు. మాకవరం , వనుగుమ్మ, బరడ, ఏనుగురాయి, జర్రెల పం చాయితీల్లో వరి నాట్లు నీటమునిగాయి.

వట్టిగెడ్డకు జలకళ

రాజవొమ్మంగి: మండలంలో కురుస్తున్న భారీ వర్షా లకు వాగులు, గెడ్డలు ఉప్పొంగాయి. ప్రధాన రహ దారిపై నుంచి వట్టిగెడ్డ వాగు ప్రవహిస్తుండటంతో పాఠశాలకు వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు అతి కష్టంమీద దాటించారు.పెద్దేరు, చిన్నేరు పొంగి ప్రవహించాయి. ఈ నీరంతా వట్టిగెడ్డ జలాశయంలో చేరడంతో కళ కళలాడుతోంది. వరదనీరు పొర్లుకట్టుపై నుంచి పొంగి ప్రవహిస్తోంది. వ్యవసాయానికి అనువుగా వర్షాలు కురుస్తుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

కూలిన ఇంటిగోడ

హుకుంపేట: మండలంలోని గురువారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మండలంలోని తీగలవలస పంచాయతీసరళం గ్రామంలో గిరిజనుడు వంతాల రామ్మూర్తి ఇంటిగోడ కూలింది.

దుంబ్రిగుడ: మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పోతంగి పంచాయతీ చెలిమరవలస గ్రామ సమీపం లో రోడ్డు కోతకు గురైంది. దీంతో రాకపోకలకు అం తరాయం ఏర్పడింది. చాపరాయి, సంపంగి గెడ్డలు పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

చింతపల్లి: మండలంలో కుడుంసారి పంచాయతీ కోట గున్నల గ్రామంలో పొంగి నారాయణమ్మ ,అదే పం చాయతీ మండిపల్లి గ్రామానికి చెందిన సాగిన సన్యాసమ్మ ఇంటి గోడలు వర్షాలకు కూలిపోయాయి.

నిలిచిన రాకపోకలు

చింతూరు: మండలంలోని జల్లివారిగూడెం వాగు పొంగి రహదారి పైనుంచి ప్రవహించడంతో మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు మండలంలో 64.6 ఎంఎం వర్షపాతం నమోదైంది. తిమ్మిరిగూడెం, ఏజీకొడేరు నడుమ జల్లివారిగూడెం వాగు పొంగి వరదనీరు రహదారి పైనుంచి ప్రవ హించింది. దీంతో చింతూరు, వీఆర్‌పురం మం డలాల మధ్య మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచి పోయాయి.



చెలిమరవలస గ్రామ సమీపంలో కోతకు గురైన రోడ్డు



కోటగున్నలలో కూలిన ఇంటిగోడ



రాజవొమ్మంగి శివారులో ప్రవహిస్తున్న వట్టిగెడ్డ వాగు దాటుతున్న విద్యార్థులు



ముంచంగిపుట్టు మండలం కర్రిముఖిపుట్టు వద్ద నీటమునిగిన వరినాట్లు



సరళం గ్రామంలో వర్షానికి కూలిన ఇంటిగోడ



పాడేరు మండలంలోని బొక్కెళ్లు సమీపంలో కాజ్‌వే మీదుగా ఉధృతంగా ప్రవహిస్తున్న మత్స్యగెడ్డ

పేదలందరికీ సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్
- ఇళ్లు, పోడు భూములకు పట్టాల పంపిణీ



పోడు భూముల పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

వీఆర్‌పురం: అర్హత గల పేదలందరికీ సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నాగులపల్లి ధన లక్ష్మి ,ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(బాబు) అన్నారు. రేఖపల్లిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఆర్‌అండ్‌ఆర్, డీకేటీ పట్టాలు, కొత్త పింఛన్లను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ పాలనలో కేవలం ఆ పార్టీ కార్యకర్తలకే సం క్షేమ పథకాల ద్వారా లబ్ధిచేకూరేదని అన్నారు.నేడు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు సంబంధం లేకుండా అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మండలంలోని 41 కాంటూరు పరిధిలోని పోలవరం ముంపు ప్రభావిత గ్రామాలైన కొల్లూరు, కొండేపూడి, తుమ్మిలేరు, పోచ వరం, చొక్కనపల్లి గ్రామాలకు చెందిన 562 మంది గిరిజన నిర్వాసితులకు ఏలూరు జిల్లా లో ఆర్‌అండ్ ఆర్ కాలనీలో నిర్మించిన గృహాల పట్టాలను లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. వివిధ రకాల 259 కొత్త పిం ఛన్లను అందజేశారు. అలాగే రేఖపల్లిలోని నాయక పోడు గిరిజన రైతులు 32 మందికి చెందిన 67 ఎకరాల పోడు భూమి పట్టాలను అందజేశారు.

నెరవేరిన 30 ఏళ్ల కల

సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి వ్వాలని 30 ఏళ్లుగా అధికారులను కోరినా ప్రయో జనం లేకపోయింది. జగనన్న ప్రభుత్వంలోనే తమకు న్యాయం జరిగిందని రేఖపల్లి గ్రామానికి చెం దిన నాయకపోడు గిరిజనులు ఆనందం వ్యక్తం చేశా రు.తహసీల్దార్ ఎన్.శ్రీధర్, ఎంపీడీవో రత్నకుమారి, ఆర్‌అండ్‌ఆర్ కమిటీ సభ్యుడు వి.గాంధీబాబు, జెడ్పీ టీసీ వాళ్ల రంగారెడ్డి ,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పొడియం గోపాల్, వ్యవసాయ సలహామం డలి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, పార్టీ జిల్లా కార్య దర్శి బొడ్డు సత్యనారాయణ ,వైస్ఎంపీపీ ముత్యాల భవాని, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, సర్పంచ్‌లు పిట్టా రామారావు ,సోడె నరసమ్మ, ముట్ల బాలరాజు, ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు పాల్గొన్నారు.

బాధ్యతగా సేవలందించండి

కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం



మండల పరిషత్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, కలెక్టర్ సుమిత్‌కుమార్

పెదబయలు: ప్రజలకు పథకాలు సకాలంలో అందించ డమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని ఆయనతోకలిసి ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో విద్య, వైద్య, ఐసీడీఎస్ వ్యవస్థలు క్షేత్రస్థాయిలో సరిగ్గా పనిచేస్తే మంచి ఫలి తాలు వస్తాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం క్షేత్ర స్థాయిలో మరింత మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని ఆదేశించారు. మండల పరిషత్ కార్యలయ భవనానికి డైనింగ్ హాల్, ఇతర గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తానన్నారు. అసంపూర్తిగా ఉన్న భవనం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్న కలెక్టర్, ఎమ్మెల్యేకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం వారిని ప్రజాప్రతినిధులు,అధికారులు సత్కరిం చారు. పలు సమస్యలపై కలెక్టర్ వినతులు స్వీకరించా రు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సిబ్బంది మొక్కలు నాటారు. ఎంపీపీ వరహాలమ్మ, జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, ఎంపీడీవో ఎల్.పూ ర్ణయ్య, తహసీల్దార్ కృష్ణారావు, వైస్ ఎంపీపీలు సోనె, రాజు బాబు, మాజీ ఎంపీపీ సల్లంగి ఉమామహేశ్వర రావు, సూర్యనారాయణ, సర్పంచ్ మాధవరావు, ఎం పీటీసీ బొంజుబాబు, మాజీ జెడ్పీటీసి గంగాభవాని పాల్గొన్నారు.

సచివాలయాల్లో సకాలంలో సేవలు

- రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రావత్
- సిబ్బందికి ఆదేశం



పూజారి పాకలులో రబ్బర్ రైతులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రావత్

మారేడుమిల్లి : ఏజెన్సీలోని గ్రామ సచివా లయాల ద్వారా సకాలంలో ప్రజలకు సేవలు అందించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ ఆదేశించారు. గురువారం ఆయన మండలంలో పర్య టించారు. సున్నంపాడు గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలో గిరిజనులు పథకాలకు చేసుకున్న దరఖాస్తులను వెం టనే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. అనంతరం స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలను సం దర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. బోధన తీరును పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూజారి పాకలు గ్రామంలోని రబ్బర్ ప్లాంట్‌ను పరి శీలించారు. అక్కడి రబ్బర్ రైతులతో మాట్లాడారు. రబ్బర్ ప్రాసెసింగ్ విధానాన్ని పరిశీలించారు. ఏజె న్సీలో రబ్బర్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్థికశాఖ ఆర్ఎంఅండ్ఎఫ్‌పీసీటీఎన్ గుల్జార్, రాష్ట్ర ఫైనాన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి బి. సునిల్ కుమార్ రెడ్డి, ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్, డీఎ ఫ్‌వో జీజీ నరేంద్ర, ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారి చిట్టిబాబు, ఎంపీడీవో జయంతి, డీడీ బాలాజీ పాల్గొన్నారు.

రంపచోడవరం ఐటీడీఏలో సమీక్ష

రంపచోడవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథ కాలు అర్హులైన గిరిజనులందరికి అందజేసే బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ అన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖ ఆర్ఎంఎఫ్‌పీ సీటీ కార్యదర్శి యన్. గుల్జార్, ఆర్థిక శాఖ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ధికారి బి. సునిల్ కుమార్ రెడ్డి, ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం భన్సల్, డీఎఫ్‌వో నరేంద్రన్ సమీ క్షలో పాల్గొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నాలుగేళ్ల కాలంలో అమలు చేసిన అభివృద్ధి పనులపై సమీక్షిం చారు. పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌లు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మా ణానికి అటవీ అభ్యంతరాలపై అధికారులతో చర్చిం చారు. గిరిజన సహకార సంస్థ పనితీరుపై సమీక్షిం చారు. గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని తెలిపారు. ప్రతీ నెల ఏజెన్సీ ఆసుపత్రుల్లో కనీసం 20 ప్రసవాలు జరగాలన్నారు. ప్రతీ గ్రామానికి విద్యుత్ సదుపాయం ఉండాలని, ఇం కావిద్యుత్ లేని గ్రామాలు ఉంటే తగిన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. మహిళల అభివృద్ధి కొరకు తయారు చేసిన ప్రణాళిక వివారాలు తెలుసు కున్నారు.

ఓటరు సవరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు



వీడియో సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సాక్షి,పాడేరు: జిల్లా వ్యాప్తంగా ఓటరు సవరణ ప్రక్రి యపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ సుమి త్‌కుమార్ రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం తన కార్యాలయం నుంచి అన్ని మం డలాల తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో పలు సూచనలు చేశారు. ఫారం-8 సేకరణ, వందేళ్ల వయసు పైబడిన ఓటర్లు, ఒకే ఇంటిలో ఉన్న 10మంది ఓటర్ల పరిశీలన, జీరో డోర్‌నెంబర్ నివాసాలపై సమగ్ర పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామా లలో సేకరించిన ఫారం 6,7,8లకు సంబంధించి ఆన్‌లైన్‌లో నమోదుకు గ్రామ సచివాలయాల సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనలో నిర్లక్ష్యంగా వహిస్తే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమా వేశంలో జేసీ శివశ్రీనివాస్,రంపచోడవరం,పాడేరు ఐటీడీఏ పీవోలు సూరజ్ గనోరే, వి.అభిషేక్, రం పచోడవరం సబ్‌కలెక్టర్ శుభంబన్సల్ తదితరులు పాల్గొన్నారు.

97 శాతం మేర పూర్తి : డీఆర్వో అంబేడ్కర్



రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న డీఆర్వో అంబేడ్కర్

జిల్లాలో ఓటర్ల సవరణ సర్వే 97శాతం మేర పూర్తయినట్టు డీఆర్వో అంబేడ్కర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో పలు రాజకీయ పార్టీల నేత లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. మూడు నియోజకవర్గాల పరిధిలో 7లక్షల 28వేల 513మంది ఓటర్లు ఉన్నారన్నారు. అరకులో యలో 2లక్షల 29వేల 580 మంది ఓటర్లు, పాడే రులో 2లక్షల 30వేల 90మంది ఓటర్లు, రంపచోడవ రంలో 2లక్షల 68వేల 843మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 7లక్షల 6వేల 267మంది ఓటర్లకు సంబంధించి ఇంటింటా సర్వే చేసినట్టు ఆయన వివరించారు. జీరో ఇంటి నంబర్ల గృహాలు 10,151 ఉన్నాయని, వీటికి ఇంటి నెంబర్లు కేటాయిస్తామన్నారు. ఓటర్లలో మృతులు 3949మం ది, రెండు చోట్ల నమోదైన ఓటర్లు 4850 మంది, నకిలీ ఓటర్లు 48, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు 707మంది, డోర్ నెంబర్లలో అందుబాటులో లేని ఓటర్లు 576 మంది ఉన్నారని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నేతల సూచనలు మేరకు 68 మం ది ఓటర్లలో 40 మందిని పునః పరిశీలన చేయడం జరిగిందన్నారు. మరో 28మంది ఓటర్ల పరిశీలనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారి చిరంజీవిపడాల్, వైఎ స్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్ల న్నదొర, బీజేపీ నేత డాక్టర్ రాఘవేంద్రరావు తదిత రులు పాల్గొన్నారు.

ఎంపీపీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మేకల పర్యటన



మేకల హనుమంతరావును దంపతులను సత్కరిస్తున్న ఎంపీపీ నీలవేణి

అనంతగిరి: బొర్రా, అరకు గిరిజన మ్యూజియంను గురువారం ఎంపీపీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మేకల హనుమంతరావు కుటుంబ సమేతంగా గురువారం సందర్శించారు. స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో మేకల హనుమంతరావు దంపతులను ఎంపీపీ శెట్టి నీలవేణి సత్కరించారు. కోఆప్షన్ సభ్యుడు మదీనా, ఎంపీడీవో కుమార్, ఏవో లక్ష్మీనా రయణ, తదితరులు పాల్గొన్నారు.

కులధ్రువీకరణ పత్రం జారీపై 12న విచారణ



విచారణకు హాజరు కావాలని నోటీసు అందజేస్తున్న రెవెన్యూ అధికారులు

అరకులోయ రూరల్: ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం జారీపై అందిన ఫిర్యాదు మేరకు ఈనెల 12న విచార ణకు హాజరువావాలని అరకులోయ కొండవీధికి చెం దిన పిట్టల రాంబాబుకు ఆర్ఐ మత్స్యరాజు, వీఆర్వో లు కోటేశ్వరరావు గురువారం నోటీసు అందజేశారు. సంబంధిత ఆధారాలతో తహసీల్దార్ కార్యాలయంలో జరిగి విచారణకు రావాలని వారు సూచించారు.

గంజాయికి దూరంగా లేకుంటే చర్యలు

పాడేరు ఏఎస్పీ ధీరజ్ హెచ్చరిక



అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ ధీరాజ్

పాడేరు రూరల్: గిరిజన యువత గంజాయి సాగు, రవాణా, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా లేకుంటే చర్యలు తప్పవని పాడేరు ఏఎస్పీ ధీరజ్ హెచ్చరించారు. గురువారం పాడేరు సీఐ కార్యాలయ ఆవరణలో పాత గం జాయి నేరస్తులకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహిం చారు. గంజాయి సాగు, రవాణాకు సహకరించి నా.. పైలెట్‌గా వ్యవహరించినా తీవ్ర పరిణా మాలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో గం జాయితో ప్రమేయం ఉన్న ప్రతీ వ్యక్తిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుంచి గంజాయి సాగు, రవాణాకు వచ్చిన వారికి సహకరించినా, వారికి ఆశ్రయం కల్పించినా కేసు నమోదు చేసి పీడీ యాక్ట్ కింద అరెస్టు చేస్తామన్నారు. గ్రామాల్లో ఎవరికైనా గం జాయితో ప్రమేయం ఉంటే తమకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచు తామన్నారు. కార్యక్రమంలో పాడేకు సీఐ సుధాక ర్, ఎస్ఐలు లక్ష్మణరావు, రంజిత్‌కుమార్ పాల్గొ న్నారు.

క్లుప్తంగా

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

ఎటపాక: వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న పశువులను ఎటపాక పోలీసులు బుధవారం రాత్రి పురుషోత్తపట్టణం చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. వాహనంలో 11 పశువులు ఉన్నాయని వాటిలో ఆరు ఆవులు, ఐదు గేదెలు ఉన్నట్టు ఎస్‌ఐ పార్థ సారధి తెలిపారు. పట్టుకున్న పశువులను పాల్వంచ గోశాలకు తరలించి, రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేశామన్నారు. అక్రమంగా పశువులు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోగికి అంబులెన్సు ఏర్పాటు

అనంతగిరి: మండలంలోని వాలసీ పంచాయతీ పోర్లుబంధ గ్రామానికి చెందిన సెంబీ సన్యాసమ్మ కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతుంది. గురువారం బాధితురాలి ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు, నాయకులు యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన చెట్టి వినయ్ వెంటనే లంగుపర్తి పీహెచ్‌సీ వైద్యాధికారితో మాట్లాడి, గ్రామం నుంచి విశాఖ కేజీహెచ్‌కు అంబులెన్స్‌లోని బాధితురాలిని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. దీంతో కుటుంబ సభ్యులు, నాయకులు చెట్టి వినయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంటెక్, ఎం.ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాలు

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంటెక్, ఎం.ప్లానింగ్ సాయంకాలం కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. స్థానికంగా ఉద్యోగం చేస్తున్న వారికి ఈ కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తున్నట్లు ప్రవేశాల సంచాలకుడు ఆచార్య డి.ఎ.నాయుడు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 18లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంటెక్ కెమికల్ ఇంజినీరింగ్, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్, పవర్ ఎలక్ట్రానిక్ డ్రైవర్స్ అండ్ కంట్రోల్స్, రాడార్–మైక్రోవేవ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్, నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ మెరైన్ ఇంజినీరింగ్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్, క్యాడ్–క్యామ్, థర్మల్ ఇంజినీరింగ్, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్, మెడికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇండస్ట్రియల్ మెటలర్జీ, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎం.ప్లానింగ్(ఎన్విరాన్‌మెంటల్) కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు www.audoa.in సందర్శించవచ్చు.

నూకాంబిక ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

- పనులు ప్రారంభించిన మంత్రి అమర్‌నాథ్
- రూ.13 కోట్లతో ఆలయ ఆధునికీకరణ


అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ దంపతులు

అనకాపల్లి టౌన్: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గురువారం శ్రీకారం చుట్టారు. ఏపీ అర్చక సంఘం ఎగ్జామినర్ రేజేటి శ్రీరామాచార్యుల ఆధ్వర్యంలో పనుల ప్రారంభ సూచనగా కలశ పూజ, గోపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల దర్శనార్థం బాలాలయంలో తాత్కాలికంగా అమ్మవారిని ప్రతిష్ఠించారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్, హిమగౌరి దంపతులు బాలాలయంలో అమ్మవారికి తొలి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయానికి 8 దశాబ్దాల చరిత్ర ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల భక్తులు పెద్ద ఎత్తున నూకాంబిక అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకుంటారని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఆలయ గర్భాలయాన్ని విస్తరించడంతోపాటు, ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు సమకూర్చిందని, టీటీడీ దేవస్థానం నుంచి రూ.3 కోట్లను అప్పటి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మంజూరు చేశారని, తొలివిడతగా రూ.కోటి 50 వేల నిధులు విడుదల చేశారన్నారు. అమ్మవారి ప్రధాన గర్భాలయాన్ని మూసివేసి, కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన బాలాలయంలో భక్తుల దర్శనార్థం అమ్మవారి ప్రతిమను ప్రతిష్ఠించినట్లు చెప్పారు. ఇక్కడి నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు జరగనున్నాయన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో బండారు ప్రసాద్ మంత్రి దంపతులకు పట్టువస్త్రాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పీలా లక్ష్మీ శ్రీనివాసరావు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, బుద్ధ నర్సింగరావు, కొండూరు రవీంద్రనాథ్, ఆడారి ఉమా శ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, మళ్లవరపు ఈశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీ రామరాజు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు దాడి జయవీర్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

డీసీహెచ్‌ఎస్ కృష్ణారావు


చిన్నారిని పరిశీలిస్తున్న డీసీహెచ్‌ఎస్ కృష్ణారావు

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిని గురువారం అల్లూరి జిల్లా సమన్వయకర్త (డీసీహెచ్‌ఎస్) కిల్లు కృష్ణారావు సందర్శించారు. రెండు రోజుల కిందట కేజీహెచ్‌లో మృతిచెందిన ధారకొండ పంచాయతీ ఏనుగుబయలు గ్రామానికి చెందిన గర్భిణి విమలకుమారికి స్థానిక ఏరియా ఆస్పత్రిలో అందించిన చికిత్సపై ఆయన విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విచారణలో వెల్లడించిన పలు విషయాలను తెలిపారు. ఆయన మాట్లాడుతూ విమలకుమారి కుటుంబ సభ్యులు ఆరోపణలో వాస్తవం లేదన్నారు. గత నెల 28న మధ్యాహ్నం గర్భిణి విమలకుమారి చింతపల్లి ఏరియా ఆస్పత్రిలో చేరిందన్నారు. ఆమెకు బీపీ అధికంగా ఉండడంతో వైద్యులు పరిశీలనలో ఉంచారని, మరుసటి రోజు గర్భిణికి ఆకస్మికంగా బీపీ పెరగడంతో వైద్యులు బీపీ నియంత్రణ, ఫిట్స్ రాకుండా ఇంజక్షన్‌లు చేశారన్నారు. అనంతరం గర్భిణిని ఏరియా ఆస్పత్రికి తరలించారన్నారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించినట్టు చెప్పారు. అక్కడ కుడా బీపీ అధికంగా పెరగడంతో శిశువు, తల్లి మృతిచెందినట్టు ఆయన పేర్కొన్నారు. ఆస్పత్రిలో వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. వైద్యులు సమయపాలన పాటించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనను సర్పంచ్ దురియా పుష్పలత ఆస్పత్రిలో కలిశారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి, ఆస్పత్రిలో మరింత వైద్య సేవల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. గైనకాలజిస్టు సుధాశారద, వైద్య సిబ్బంది ఉన్నారు.

నడి సంద్రంలో.. ప్రాణాలు అరచేతిలో

- సముద్రంలో చిక్కుకున్న తమిళనాడు జాలర్లు
- ఆరు రోజుల పాటు నరకయాతన
- తీరానికి సురక్షితంగా తీసుకొచ్చిన కోస్ట్‌గార్డ్స్


కోస్ట్ గార్డు అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్న తమిళనాడు మత్స్యకారులు

మహారాణిపేట: నడి సంద్రంలో తమిళనాడుకు చెందిన మత్స్యకారులు చిక్కుకుని నరకయాతన అనుభవించారు. ఆరు రోజుల పాటు తినడానికి తిండి లేక, తాగడానికి మంచి నీరు లేక అల్లాడిపోయారు. ప్రాణాలు అరచేత పట్టుకుని.. నీడలా వెంటాడిన మృత్యువుతో పోరాడారు. ఇండియన్ కోస్ట్‌గార్డు సాయంతో సురక్షితంగా తీరానికి చేరుకున్నారు. తమిళనాడుకు చెందిన గణపతి పెరుమాళ్ బోటు ఆగస్టు 24న కాసిమేడు నౌకాశ్రయం నుంచి చేపల వేటకు బయలుదేరింది. చెన్నైకి నార్త్ ఈస్ట్ నుంచి 240 మైళ్ల దూరంలో వేట చేస్తుండగా.. ఈ నెల ఒకటో తేదీన మరమ్మతులకు గురైంది. ఈ బోటులో వేటకు వెళ్లిన 10 మంది మత్స్యకారులు నడిసంద్రంలో చిక్కుకుని నరకయాతన అనుభవించారు. సమాచారం అందుకున్న తమిళనాడు మత్స్యశాఖ అధికారులు కోస్ట్ గార్డ్‌ను సంప్రదించారు. దీంతో ఆయూష్ నౌక రంగంలోకి దిగింది. తమిళనాడు మత్స్యకారులను విశాఖ తీసుకొచ్చి మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ విజయకు అప్పగించారు. ప్రస్తుతం ఫిషింగ్ హార్బర్‌లో బోటు మరమ్మతులు జరుగుతున్నాయి.

తీవ్ర ఇబ్బందులు పడ్డాం

బోటు మరమ్మతులకు గురి కావడంతో నడి సంద్రంలో చిక్కుకున్నాం. ఆరు రోజుల పాటు తీవ్ర ఇబ్బందులు పడ్డాం. నా భార్య, పిల్లలను మళ్లీ చూస్తానని అనుకోలేదు. మా ప్రాణాలు దేవుడిపైనే భారం వేశాం. మొత్తానికి తీరానికి చేరాం. మమ్మల్ని ప్రాణాలతో రక్షించిన అధికారులకు కృతజ్ఞతలు.

– ఎం.శరవణన్, కాసిమేడు ఫిషింగ్ హార్బర్, తమిళనాడు

ఆరు రోజులు.. నరకయాతన

ఎన్నో ఏళ్లుగా సముద్రంలో వేట చేస్తూ.. జీవనం సాగిస్తున్నాను. ఇన్నేళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి చూడలేదు. తినడానికి తిండి లేదు.. తాగడానికి నీరు లేదు.. కంటి నిండా కునుకు లేదు. ఎప్పుడు ఒడ్డుకు చేరుతామా అని ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ఆరు రోజుల పాటు గడిపాం. ఎవరు సాయం చేస్తారా అని ఎదురుచూశాం. కోస్ట్ గార్డ్ సిబ్బందికి ధన్యవాదాలు. చాలా సంతోషంగా ఇంటికి వెళుతున్నాను.

– ఎస్.రాజు, కాసిమేడు ఫిషింగ్ హార్బర్, తమిళనాడు

ఒడ్డుకు చేరుతామన్న నమ్మకం పోయింది

సముద్రం మీద ఆధారపడి నా కుటుంబం బతుకుతోంది. గతంలో సముద్రంలో వేట చేస్తున్న సమయంలో బోటు మరమ్మతులకు గురైంది. రిపేర్ చేసి ఒడ్డుకు చేరాం. ఈ సారి కూడా బోటుకు మరమ్మతులకు చేసేందుకు ప్రయత్నించినా.. సాధ్యం కాలేదు. అలల తాకిడి ఉధృతంగా ఉంది. పరిస్థితి మా చేయి దాటిపోయింది. ఒడ్డుకు చేరుతామన్న నమ్మకం కూడా సన్నగిల్లింది. జీవితం మీద ఆశలు వదులుకున్నాం. కానీ దేవుడు దయతో ఒడ్డుకు చేరాం. మమ్మల్ని రక్షించిన అధికారుల మేలు మరువం.

– రవికుమార్, కాసిమేడు ఫిషింగ్ హార్బర్, తమిళనాడు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


చింతూరులో కొత్త పింఛన్లు అందచేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

చింతూరు: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలుచేస్తూ సుపరిపాలన అందిస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్(అనంతబాబు) అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని కొత్తగా పింఛన్లు మంజూరైన 324 మందికి సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతూరులో గతంలో ఉన్న మూడు వేల పింఛన్లతో పాటు కొత్తగా 2300 పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. చింతూరు ఏరియా ఆస్పత్రిలో డయాలిసిస్ సెంటర్‌తో పాటు విలేజ్ క్లినిక్‌లతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయన్నారు. చింతూరు మండలంలో 40 గ్రామాలకు శబరినది నుంచి తాగునీరు సరఫరాకు చర్యలు చేపట్టామని, నూతనంగా సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక మండలాలకు చెందిన 12 మంది దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన మూడు చక్రాల వాహనాలను వారు అందజేశారు. ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, కో–ఆప్షన్ మెంబర్ ఎండీ అక్బర్‌అలీ, మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, నాయకులు కృష్ణ, రాంప్రసాద్, మురళి, శివ, త్రిమూర్తులు, ఖాదర్‌షరీఫ్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, తహసీల్దార్ సుబ్బారావు, ఎంపీడీవో వెంకటరత్నం పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్ల పాత్ర కీలకం

కూనవరం: మండలంలోని కోతులగుట్టలో గ్రామంలో చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక మండలాలకు చెందిన సచివాలయ కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కన్వీనర్ల పాత్ర కీలకమన్నారు. పలు అంశాలపై సచివాలయ కన్వీనర్లకు దిశానిర్దేశం చేశారు. టేకుల బోరులో 244 మందికి నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు దీకొండ గంగాధర్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇంటి పూర్ణానందం, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, నాయకులు గుజ్జా బాబు, కరక లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి దివ్యాంగుల సహాయ ఉపకరణ శిబిరాలు

తుమ్మపాల : ప్రభుత్వం దివ్యాంగుల కోసం చేపట్టే సహాయ ఉపకరణాల శిబిరాలు వారికి అద్భుత అవకాశం అని ఎంపీ బీవీ సత్యవతి అన్నారు. స్థానిక వివేకానంద హాలులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వికలాంగుల సంక్షేమంలో భాగంగా ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీమ్ కో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాల శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో దివ్యాంగులకు ఉపకరణాలు అందించాలని కేంద్ర సహాయ మంత్రి నారాయణస్వామిని కోరిన వెంటనే ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. ఉపకరణాలుగా మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, చంకకర్రలు, కృత్రిమ కాళ్లు, చెవి మిషన్లు, వాకింగ్ స్టిక్స్ అందిస్తామన్నారు.

విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ జగదీష్ మాట్లాడుతూ ఉపకరణాల సహాయ శిబిరాలకు దరఖాస్తు చేసుకునే దివ్యాంగులు అన్ని ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. శిబిరాలు నిర్వహించే ప్రదేశం, తేదీలను త్వరలో తెలియజేస్తామన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

జి.మాడుగుల: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలు అందిస్తున్న పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి తెలిపారు. మండలంలో జి.మాడుగుల పంచాయతీ గాంధీనగరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ పౌష్టకాహార వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పీడీ సూర్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో విరివిగా దొరికే పోషక విలువలు గల అహారంలో మరింత ఆరోగ్యం లభిస్తుందన్నారు. చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరించారు. సర్పంచ్ కిముడు రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు మత్స్యరాస విజయకుమారి, పాడేరు సీడీపీవో ఝాన్సీరాణి, సూపర్‌వైజర్ మాధవి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

స్నాతకోత్సవానికి ఏయూ ముస్తాబు


సిద్ధమవుతున్న వేదిక


వేదిక ఎదురుగా సీటింగ్

ఏయూక్యాంపస్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం 87,88,89,90 సంయుక్త స్నాతకోత్సవం ఈ నెల 9వ తేదీన జరగనుంది. దాదాపు నాలుగేళ్ల తరువాత జరగనున్న ఈ స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చాన్సలర్ హోదాలో హాజరవుతున్నారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై సుమారు మూడు గంటలకు పైగా స్నాతకోత్సవం జరగనుంది. స్నాతకోత్సవం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే కట్టమంచి రామలింగారెడ్డి స్నాతకోత్సవ మందిరాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు.

స్నాతకోత్సవంలో సుమారు 690 మంది డాక్టరేట్లు అందుకోనున్నారు. వీరితో పాటు బంగారు పతకాలు, ప్రైజ్‌లు సాధించిన వారు 600 మంది వరకు ఉన్నారు. దీనితో వేదికపై పట్టాలు, ప్రైజ్‌లు, మెడల్స్ తీసుకునే వారు 1,290 మందికి పైగా ఉంటారు. వీరితో పాటు వారి కుటుంబ సభ్యులు సైతం అదే సంఖ్యలో కార్యక్రమానికి హాజరవుతారు. అతిథులు, ఆహ్వానితులు కార్యక్రమంలో పాల్గొంటారు. దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.

కార్యక్రమం జరిగే స్నాతకోత్సవ మందిరాన్ని సరికొత్తగా తీర్చిదిద్దుతున్నారు. సభా వేదికతో పాటు గవర్నర్ కోసం ప్రత్యేకంగా ఒక గ్రీన్ రూంను సిద్ధం చేస్తున్నారు. గవర్నర్‌తో పాటు ఇతర అధికారలు ధరించే ప్రత్యేకమైన స్నాతకోత్సవ వస్త్రాలు ఇప్పటికే సిద్ధం చేశారు. వేదికపై రాష్ట్ర గవర్నర్, ఉపకులపతి, ముఖ్య అతిథి, గౌరవ డాక్టరేట్‌లు అందుకునే వారు ఆశీనులు కావడానికి ప్రత్యేకమైన కుర్చీలను సైతం సిద్ధం చేశారు. వీటిని కేవలం స్నాతకోత్సవ సమయంలో మాత్రమే వినియోగిస్తారు. ఇప్పటికే వీటికి సభావేదిక వద్దకు తీసుకువచ్చారు. సభావేదిక, ప్రాంగణంలో భారీ శీతలీకరణ యంత్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు.

2500 మంది వీక్షణ

స్నాతకోత్సవ మందిరంలో జరిగే కార్యక్రమానికి దాదాపు 2500 మంది వరకు ప్రత్యక్షంగా వీక్షిస్తారు. దీనికి అనుగుణంగా సీటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ అభ్యర్థికి ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కేటాయించి, ముందుగానే వారికి తెలియజేస్తారు. వారికి కేటాయించిన స్థానాలలో మాత్రమే వారు కూర్చోవాలి. అదే విధంగా డాక్టరేట్ తీసుకునే వారితో పాటు ఒకరిని అనుమతిస్తారు. వారికి వేరుగా సీటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి అనుగుణంగా ఇప్పటికే వేదిక ఎదురుగా సీటింగ్ ఏర్పాట్లను ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నానికి పూర్తిస్థాయిలో వేదికను సిద్ధం చేసే దిశగా సిబ్బంది పనిచేస్తున్నారు. సాయంత్రం స్నాతకోత్సవం మందిరాన్ని ఏయూ ఉన్నతాధికారులు సందర్శించి, పనులను పరిశీలిస్తారు.

స్నాతకోత్సవ మందిరం చుట్టూ సుందరంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే చుట్టూ ఉన్న రహదారులను మరమ్మతులు చేయడం, కొత్తవాటిని నిర్మించడం పూర్తి చేశారు. స్నాతకోత్సవ మందిరం వెనుక భాగంలో ఉన్న పిచ్చి మొక్కల తొలగించి, చెట్లకు ప్రూనింగ్ పనులు పూర్తిచేశారు. పారిశుధ్య సిబ్బంది ఎప్పటిప్పుడు వ్యర్థాలను తొలగించి, తరలిస్తున్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు


ఐఎఫ్‌పీ వినియోగాన్ని పరిశీలిస్తున్న విద్యాశాఖ శిక్షణ విభాగం రాష్ట్ర డైరెక్టర్ మస్తానయ్య

విశాఖ విద్య: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన చదువులు సాగించి భవిష్యత్‌కు పటిష్టమైన బాటలు వేసుకోవాలని విద్యాశాఖ శిక్షణ విభాగం రాష్ట్ర డైరెక్టర్ మస్తానయ్య అన్నారు. గురువారం విశాఖ జిల్లాలోని పలు పాఠశాలలను సందర్శించారు. అడవివరం జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించిన ఆయన పదో తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ వినియోగం ఎలా ఉందనేది తెలుసుకున్నారు. ఐఎఫ్‌పీ ఎలా ఉపయోగపడుతుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకొస్తుందన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌పై పాఠ్యాంశాల బోధన వల్ల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే అవకాశం ఉంటుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఇమంది పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
DISTRICT OFFICE::COLLECTORATE COMPOUND, ALLURISITHARAMARAJU

No.P.Admn.1/Recruitment/2023-24 **EMPLOYMENT NOTIFICATION** Dated: 07.09.2023

Applications are invited from the eligible candidates of AllurisitharamaRaju District for recruitment of Personnel in the cadres of Technical Assistants, Date Entry Operators and Helpers on contract basis for a period of 02 (Two) months through District Selection Committee headed by the Joint Collector & EOED, APSCSCL, AllurisitharamaRaju to utilize the services at Paddy procurement Centers under the control of Procurement Supporting Agency (PSA). Application form can be downloaded from https://allurisitharamaraju.ap.gov.in/ or obtained from District Manager's Office, APSCSCL, Collectorate compound, AllurisitaramaRaju.

S.No.	Details	Date and Time
1	Starting Date for Submission of Application	07.09.2023/10.30 AM
2	Last Date for Submission of Application by Post/ Personel	27.09.2023/ 5.00 PM

S. No.	Name of the Post	No. of Posts recruited	Eligibility	Age Limit Min.	Age Limit Max.	Age Limit Max. for SC/ST	Salary under monthly Remuneration only	Period of Contract	Jurisdiction work
1	Technical Assistants	46	Should have a Bachelor's Degree in Agriculture/ Microbiology/ Biochemistry/ Biotechnology/ BZC (Botany Zoology Chemistry)/ Any Bachelor's Degree in Life Sciences/ Diploma in Agriculture	21	40	45	Should be paid as per existing Norms of the APSCS Corporation Limited	Contract period two (2) months	At PSAs within Allurisitharama Raju District
2	Data Entry Operator	46	Should have a bachelor's degree in any field & Should have Good Computer Knowledge. Post Graduate Diploma in Computer Application would be an advantage	21	40	45	Should be paid as per existing Norms of the APSCS Corporation Limited	Contract period two (2) months	At PSAs within Allurisitharama Raju District
3	Helpers	46	Should possess 8th Class -10th Class	21	40	45	Should be paid as per existing Norms of the APSCS Corporation Limited	Contract period two (2) months	At PSAs within Allurisitharama Raju District

Applicants should submit their applications in the prescribed format along with relevant attested copies of certificates. Applications shall be received by post/ or in person at District Civil Supplies Manager's Office, Andhra Pradesh State Civil Supplies Corporation, Collectorate compound, AllurisitharamaRaju District, Paderu. For Further information, Contact Ph. No. **7569393686.**

Note: 1) All Categories of Posts will be filled under Rule of Reservation.
2) Physical Handicapped Manpower are selected as Date Entry Operators only.
3) Number of posts may be increased or decreased in future as per the requirement only.
4) The Selected Candidates should work under the control of Procurement Support Agencies.
5) If the eligible candidates are shortage in AllurisitaramaRaju District, applications from neighbouring District will be considered.

Station : ALLURISITHARAMARAJU
Date : 07.09.2023

JOINT COLLECTOR & EOED,
APSCSCL:: ALLURISITHARAMARAJU